నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి అస్వస్థత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గురువారం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు పేర్కొన్నారు. ఇటీవల కాలంగా గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా ఎండల్లో తిరుగుతున్న నేపథ్యంలో స్వల్ప అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం వివిధ పర్యటనలో ఉండటం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు గిరిధర్‌రెడ్డిని చూసేందుకు ఆసుపత్రికి రావడంతో, తన ఆరోగ్యం నిలకడగా ఉందని, సాయంత్రానికి డిశ్చార్జ్ అవుతున్నానని, కార్యకర్తలు వెళ్లిపోవాలని కోటంరెడ్డి గిరిధరరెడ్డి సూచించారు.

## కాకాణి కోసం పోలీసుల గాలింపు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్వార్డ్ అక్రమ తవ్వకాలు, రవాణా, పేలుడు పదార్థాల వినియోగం కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ఎస్పీ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో ఆరు ప్రత్యేక బృందాలు హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలో తనిఖీలు చేస్తున్నాయి. మరోవైపు పొదలకూరులో నమోదైన కేసుకు సంబంధించి కాకాణి హైకోర్టులో వేసిన పిటీషన్‌ను బుధవారం న్యాయస్థానం కొట్టేయడంతో ఉత్కంఠ నెలకొంది.



## అట్టడుగు ఉన్నవారి సమస్యలు పరిష్కరించాలి

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సమాజంలో అట్టడుగున ఉన్న వారి సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం కోసం కలెక్టర్ ఆనం ద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపు 6,400 వినతలు అందాయన్నారు. ఇందులో 2,582 వినతులు ప్రతి బ్రుధవారం తాము నిర్వహించే ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చి నవని వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నోరులేని గిరిజనులు అనేక మంది ఉన్నారని వారిలో అర్హతలు ఉండి కూడా పెన్షన్లు, ఇళ్ళు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. వారికి సత్వరమే ఆధార్ కార్డులు అందించి తద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో రెవెన్యూకి సంబంధించిన భూ సమస్యలే అధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేకంగా సమావేశమైనందుకు వారికి తమ ధన్యవాదాలన్నారు. భూ సంబంధ సమస్యలను త్వరలోనే పరిష్కరించి అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ తగువిధంగా శిక్షిస్తామన్నారు. ప్రతివారం మండలస్థాయిలో పీజీఆర్ ఎస్ అర్జీలపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లకు కలెక్టర్ ఆనంద్ దిశానిర్దేశం**

కలెక్టర్ రెవెన్యూ సమస్యలను అర్జీల వారీగా పరిశీలించి సంబంధిత - 2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తమకు ఓటేసి గెలిపించిన ఓటర్ను ప్రత్యేకంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని, సమస్యలు పరిష్కరించే మార్గంగా ప్రజల్లో ఉన్న అసమ్మతిని, వారి హృదయాల్లో భావన ఎలా ఉందని తెలుసుకోవడానికి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించడం విశేషం. అయితే గురువారం స్థానిక 35 వార్డులు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. 'సమస్య మీది.. పరిష్కారం నాది' అనే నినాదంతో ఆయన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 35 వార్డులో ప్రతి గృహాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే -మిగతా 2లో

### జగన్ బెయిల్‌ని

## వెంటనే రద్దు చేయండి

### నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశ్యంతోనే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు.

వివరాలు 08లో

### అరుంధతివాడలో స్మశాన వాటికకు

## మరమ్మతుల లోపం



లోపల పేజీలో

## రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని, హామీలు అమలు చేయమంటే రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి విమర్శించారు. గురువారం వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బహిరంగంగా ప్రశ్నిస్తే.. వారిపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజకీయ కక్ష -మిగతా 2లో

# రెవెన్యూ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, ఆర్డీవోలతో కలిసి రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలపై కూలంకషంగా చర్చించా రు. పలు పరిశ్రమలు, విద్యాసంస్థల ఏర్పాటుకు భూముల కేటాయింపు, ప్రైవేటు పట్టా భూములను నిషేధిత 22ఏ నుంచి తొలగించుట, రీసర్వే సమస్యలు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్దీకరణ, వెబ్‌ల్యాండ్‌లో ఎదువుతున్న సాంకేతిక సమస్యలు, అసైన్‌మెంటు భూముల కేటాయింపు, మ్యూటేషన్లు, పివోటి, ఇనాం యాక్ట్‌ల వర్తింపు, భూముల రిజిస్ట్రేషన్‌లో తలెత్తుతున్న సమస్యలు, చట్టపరంగా భూసమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న పలు అంశాలను తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రెవెన్యూ అధికారులు సూచించిన ప్రతి సమస్యపై కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. చట్టపరంగా, సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ చట్టాలకు లోబడి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూలో మ్యూటేషన్లు సక్రమంగా జరిగితే 99 శాతం రెవెన్యూ సమస్యలు వచ్చే అవకాశం ఉండదన్నారు. తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సమస్యను సక్రమమైన పద్దతిలో పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చట్టపరంగా ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి కాని, జేసీ దృష్టికి కాని తీసుకురావాలని సూచించారు. సమావేశంలో జిల్లా సర్వేల్యాండ్ రికార్డుల ఏడీ నాగశేఖర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, తహశీల్దార్లు, డీటీలు, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని గాయత్రి నగర్‌లో ఉన్న నలంద స్కూలు 35వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యా ర్థిని, విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇష్టంగా చదువుకోవాలని అలాగే తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారి భవిష్యత్తు బాగుండాలని ఎక్కువ ఫీజులు పెట్టైనా మంచి పాఠశాలలో చదివించాలని ఉద్దేశంతో తల్లిదండ్రులు కష్టపడి విద్యార్థులను చదివిస్తున్నారు. మీరు మంచి చదువులు చదివి తల్లి దండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అలాగే చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి కీర్తి,ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కష్టపడి ఇష్టంతో చదవాలని తెలిపారు. విద్యార్థి దశలో కష్టపడితే ఉన్నత శిఖరాలు అధిరో హించవచ్చని తెలిపారు. అలాగే విద్య యొక్క ఆవశ్యకత గురువు గొప్పత నాన్ని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే విద్యార్థులకు వారి ఆశీస్సులు అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మజహర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

*(మొదటి పేజీ తరువాయి)*

సాధింపులు చేస్తున్నారని మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని పలు నియోజకవర్గాల కన్వీనర్లు, ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కన్వీనర్లతో కలసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 10, 15 రోజుల నుంచి నెల్లూరు జిల్లాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామిలపై ఆయన ప్రశ్నిస్తుండడంతో ఇలా ఆయనపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు. ఓ దినపత్రికలో కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి పెద్ద ఆర్టికల్ ప్రచురించారని, ఆయన దోషి అంటూ రాశారని అన్నారు. గౌరవ కోర్టు తీర్పు ఏం ఇచ్చిదంటే దర్యాప్తు కొనసాగుతుంది, పూర్తి ఆధారాలు లేవంటూ తెలియజేసిందన్నారు. వారి వద్దనున్న ఆధారాలు కోర్టుకు ఎందుకు ఇవ్వలేదని, ఇది కుట్రగా భావిస్తున్నామన్నారు. తొలుత ఒక ఆరోపణ చేయడం, దానిని మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసులు నమోదు చేయించడం వంటి పనులు చేస్తున్నారని అన్నారు. పోసాని మీద కూడా ఇలాగే చేశారని, వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయలేక ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి దానిని సెన్సేషనల్ చేసి ప్రజలకు పక్కదారి పట్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం అమలవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగంలో ఇదొక భాగమని భావిస్తున్నామని, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక సభలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పనులు చేయవద్దని చెప్పారని, వైసీపీకి 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని, వారందరికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందకూడదా అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రతి రోజు ప్రశ్నిస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నందుకే ఆయనను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ నష్టాలు తగ్గించాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టారని, నెల్లూరు జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెటితే 10 నెలల వ్యవధిలో జరిగిన దోపిడి మీకే తెలుస్తుందన్నారు. ఇసుక, మైనింగ్, మట్టి ఇలా అన్ని చోట్ల జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు. 40 సంవత్సరాల టీడీపీ పార్టీ చరిత్రలో 20సంవత్సరాలు వారు అధికారంలో ఉంటే మిగిలిన 20 సంవత్సరాల్లో కాంగ్రెస్, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాయని, అధికారం ఎప్పుడు శాశ్వతంగాఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. 10 నెలల కూటమి ప్రభుత్వ పాలన చూస్తే వైఎస్సార్సీపీ పార్టీ ఉండకూడదనే విధంగా సాగుతుందని, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేయండి అనే విధంగా చేస్తున్నారని, 40 శాతం ప్రజలు వైఎస్సార్సీపీ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారని, అది 50 శాతానికి కూడా చేరుతుందన్నారు. 30 సంవత్సరాల క్రితం నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యేగా ఉన్నారని, ఉదయగిరికి సీయంగా ఆయన వచ్చిన సందర్భంగా అభివృద్ధి గురించి ఆయనను అడిగిన వెంటనే స్పందించి స్టేజ్ మీదనే అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని, అలాంటి పాలన మంత్రి లోకేష్ నేర్చుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసేలా పాలన సాగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

**9 మందికి రూ.23 లక్షల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో 19 మందికి మంజూరైన రూ.23 లక్షల చెక్కులను బాధితులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. అలాగే ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని పేర్కొన్నారు. అదేవిధంగా పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

*(మొదటి పేజీ తరువాయి)*

తీర్చగలిగితే తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఆ సమస్యను అప్పటికప్పుడు పరిష్కరించేందుకు కింది అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నీటికి ఇబ్బందులు పడుతున్న వార్డులోని ఒక ప్రాంతానికి 23 లక్షల రూపాయలతో మంచినీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిమెంటు రోడ్లు కూడా నిధులు మంజూరు చేయించి త్వరలో ప్రారంభించేందుకు శ్రీకారం చూస్తామని తెలిపారు. అలాగే విద్యుత్ స్తంభాలను ఇబ్బందికరంగా లేకుండా అలాగే ఇల్లు లేని వారికి మరియు పెన్షన్ రాని వారి నుండి స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపాలిటీ డీఈ సాయిరాం, వివిధ శాఖల అధికారులు టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టడుగు ఉన్నవారి సమస్యలు పరిష్కరించాలి



*(మొదటి పేజీ తరువాయి)*

తహసిల్దార్లకు తగు ఆదేశాలు జారీజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడు తూ.. నిర్దిష్ట సమయంలోగా అర్జీలను పరిష్కరించాలని తహసిల్దార్లకు దిశా నిర్దేశం చేశారు. భూ సంబంధ సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసులను గమనంలోకి తీసుకొని నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. అనాథరైజ్డ్ లేఅవుట్ల విషయంలో నుడాకి తెలియజేసి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ స్థలాలను ఆక్రమిం చుకొని లేఅవుట్లు వేసి ఉంటే వాటిని గుర్తించి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవి ధంగా గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసిన వెంటనే అవసరాన్ని బట్టి నరేగా జాబ్ కార్డులు కూడా మంజూరు చేయాలన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని గిరిజనులకు వాటిని అందించే ఏర్పాట్లు చేయాలని అప్పుడే దీపం 2 పథకం వర్తిస్తుందని వివరించారు. సమావేశంలో డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, ఆర్డీఓ అనూష, జెడ్పి సీఈఓ విద్యారమ, డీయంహెచ్ఓ సుజాత, సమగ్ర శిక్ష ఏపీఓ వెంకట సుబ్బయ్య, డీపీఓ శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని, సర్వేపల్లి నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో వివాహిత మృతి

## కల్లాపురంగు తాగి బలవణ్మరణం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరకట్న వేధింపులతో కల్లాపురంగు తాగి వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బోగోలు మండలం తాటిచెట్ల పాలెం గ్రామానికి చెందిన బుచ్చింగారి సుగుణ (23) విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామానికి చెందిన హరికృష్ణ అనే ఇరువురుకి 2021 డిసెంబర్ నెలలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లయిన ఒక సంవత్సరం తర్వాత అదనపు కట్నంగా 7 లక్షల రూపాయలు తీసుకోరావాలని, భర్త హరికృష్ణతోపాటు, అత్త నర్సమ్మ, మామ నాగూరు, ఆడపడుచు నాగలక్ష్మి ఆమెను వేధించటం మొదలుపెట్టారు. వారి కుటుంబంలో నిత్యం గొడవలు సర్వసాధారణం అయిపోయాయి. అయితే ఈ గొడవలు బుధవారం తారస్థాయికి చేరడంతో మన స్థాపానికి చెందిన సుగుణ ఇంటి ముందు చల్లే కల్లాపురంగును నీళ్లలో కలుపుకొని తాగింది. కల్లాపురంగు తాగి చాలా సమయం గడిచినా, ఎవరు పట్టించుకోకపోవడంతో, ఆమె బాగా నీరసపడిపోయి స్పృహ కోల్పోయింది. పక్కనే ఉన్న ఆమె బంధువులు సమాచారాన్ని తాటిచెట్లపాలెంలో ఉన్న సుగుణ అమ్మ అన్నమ్మకు తెలియజేశారు. వారు వెంటనే పెద్దపాలెం గ్రామానికి చేరుకుని సుగుణను చికిత్స కోసం రాజుపాలెంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం సుగుణ అమ్మ అయిన అన్నమ్మ ఆమె కూతురు మరణం పై అనుమానం ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి పోస్టుమార్టం



నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అన్నమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ నరేష్ తెలియజేశారు.

# ధరల పెంపు పైన సీపీఎం ధర్నా




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో నెల్లూరు నగరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్‌సి సెంటర్ వరకు గురువారం ఉదయం నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం నిరసన ధర్నా నిర్వహించారు. వంటగ్యాస్ పై పెంచిన 50 రూపాయల పెంపుదలను ప్రభుత్వమే భరించాలని, ఇప్పటికే వివిధ రకాల భారాలతో అల్లాడుతున్న ప్రజలపై అదనపు భారాలు మోపడం తగదని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో ఉన్న అత్యధిక పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు దేశంలో మరే రాష్ట్రంలో లేవని అన్నారు. మన రాష్ట్రం కన్నా కర్ణాటకలో పది రూపాయలు తక్కువ ఉన్నదని, తమిళనాడులో మన రాష్ట్రం కన్నా 5 రూపాయల తక్కువ, కేరళ తెలంగాణ మొదలగు రాష్ట్రాలలో మన రాష్ట్రం కన్నా తక్కువ ధరలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే కరెంటు చార్జీలలో అదనపు బారాల పేరుతో భారీగా విధిస్తున్నారని, ఇంటి పన్నులు పెంచారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. వచ్చే జీతాలు వేతనాలతో కుటుంబ అవసరాలు తీరక ప్రజలు అల్లాడుతుంటే ఇప్పుడు అదనంగా గ్యాస్ పై 50 రూపాయల పెంచడం సరియైన చర్య కాదని అన్నారు తక్షణమే 50 రూపాయల పెంపుదలను రద్దుచేసి ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఇతర రాష్ట్రాల కన్నా తక్కువగా ఉండే విధంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ విధానాల తీరుమారకపోతే ప్రజా ఉద్యమాలు పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి నాగేశ్వరరావు, కే. పెంచల నరసయ్య, అబ్దుల్ అజీజ్, నాయకులు పి సూర్యనారాయణ, బీపీ నరసింహ, మూలం ప్రసాద్, షేక్ షంషాద్, టి. శివకుమారి, కత్తి పద్మ, షేక్ షాహినబేగం, మాలకొండయ్య, షేక్ జాఫర్ చెంగయ్య, షేక్ ఫయాజ్, కే సురేష్, కే.ఏమేలు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులందరి కృషి చేస్తే హానిమాన్ కలలు సహకారం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వైద్యరంగానికి అయన చెసిన కృషి, ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో వైద్యులు అందరు ఎలకృషిచెస్తే అయన కలలు నిజము చెయ్యవచ్చునో సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హెూమియోపతి వైద్యులు డాక్టర్ సరళహెప్సిబా, ఆయుర్వెద వైద్యులు డాక్టర్ గోవిందయ్య, డాక్టర్ గంగాధర్, డాక్టర్ క్రిష్ణయ్య, అల్లోపతి వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, లక్ష్మిపురం హెూమియో మెడికల్ ఆఫిసర్ డాక్టర్ నాగ జవహర్ రెడ్డి, ఇనమడుగు సిబ్బంది కాంపౌండర్ వెంకటెశ్వర్లు, ఆటెండరు జ్యోతిగారు పాల్గోన్నారు. ఈ కార్యక్రమ బాధ్యత అంత ఇనమడుగు హెూమియో మెడికల్ ఆఫిసర్ డాక్టర్ వి.కరుణాకర్ పర్యవెక్షణలో జరిగాయి. అందరు ఇలాంటి కార్యక్రమం ఏప్పుడు చూడలెదు మమ్మల్ని ఆహ్వానించినందుకు ఇంత గోప్పగా చెసినందుకు చాల సంతోసంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో కూడా జరగాలని ఆకాంషిస్తు అందరు డాక్టర్ కరుణాకర్‌ని కోనియాడరు వచ్చినవారదరికి మితాయిలు, మంచి బోజనాన్ని ఏర్పాటు చేశారు. అలా హానిమన్ జన్మదిన




వేడుకల్ని చాల సంతోషంగా జరుపుకున్నారు.

# కార్ డ్రైవర్ దారుణ హత్య

## ▸ పొదలకూరు రోడ్డు ప్రగతి నగర్‌లో ఘటన



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కార్ డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రగతి నగర్‌లో అర్ధరాత్రి చోటుచేసుకుంది. ప్రగతి నగర్ ఏ బ్లాక్‌కు చెందిన మాధవ్ కుమారుడు వాసు అనే యువకుడు నగరంలోని కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇటీవల పొదలకూరు రోడ్డులో ఘర్షణలు జరిగి ఉన్నాయి. వాసును ఎలాగైనా హత్య చేయాలని నిర్ణయించుకొని పథకం ప్రకారం వినయ్, మణికంఠ, లోకేష్, తేజ, సంతోష్ కొంతమంది కలిసి ఆర్టీసీ వద్ద ఉన్న కార్ డ్రైవర్ వాసును ఆటోలో ఎక్కించుకొని పొదలకూరు రోడ్డు ప్రగతి నగర్‌లోని దర్గా ఎదురుగా కత్తులతో విశక్షరహితంగా పొడిచి దారుణ హత్యకు పాల్పడ్డారు. అనంతరం వాసు బాడీని ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు పక్కనే ఉన్న చెత్త కుప్పలో పూడ్చారు. గమనించిన స్థానికులు దర్గామిట్ట పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రోశయ్య తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రోజయ్య తెలిపారు.

# డయల్ యువర్ డీఎం కార్యక్రమం

## ▸ ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ కరీమున్నీసా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలో ఆర్టీసీ బస్సుల సంబంధించిన సమస్యలు, సలహా సూచనల కొరకు గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ కరీమున్నీసా పాల్గొన్నారు. తమ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రయాణికుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు డిఎం కరీమున్నీసా కు ఫోన్ చేసి డిపో పరిధిలో సమస్యలను అవసరాలను పలు సలహాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఫోన్ల సమాచారాన్ని డిపో మేనేజర్ సూచనలతో డిపో ఏడీసీ భాస్కర్ రెడ్డి నమోదు చేసుకున్నారు. వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలను ప్రజలు సూచించిన సలహాల గురించి ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్.కరీమున్నీసా మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌ను స్వీకరించి తగు రీతిన సమాధానం తెలిపినట్టు వారు తెలిపారు. ఏఎస్ పేట నుండి కసుమూరుకు, ఆత్మకూరు నుండి విజయవాడ, విశాఖ పట్నంకు బస్సులు కావాలని కొన్ని బస్సు సర్వీసుల సమయాల మార్పులు చేయవలసిందిగా అలాగే మరికొన్ని సలహా సూచనలు తెలిపినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ విషయాలన్నిటిని తమపై అధికారులకు తెలిపి వారి సూచనలు పాటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్పందించి ఫోన్ కాల్స్ చేసిన ప్రయాణికులకు ధన్యవాదాలు తెలుపుతూ డిపో పరిధిలో అవసరాలైన సలహా సూచనలు తప్పకుండా పాటిస్తామని ఆమె తెలిపారు.

## ఎన్ఎంయూ ధర్నా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఆర్టిసి ఉద్యోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి వారు సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పి చెన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉదయగిరి డివిజన్ మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్రావు అధ్యక్షతన ఓబీసీలు, సీసీలు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 2025 ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటల సాగులో రసాయనకఎరువులు పురుగుమందులకు స్వస్తిపలికి సేంద్రియ పద్ధతిలో పంటల సాగు చేసేలా చూడాలన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు సాగు చేసే రైతులు 36 రకాల నవధాన్యాలు సాగు చేసి భూసారం పెరగడంతోపాటు చెట్లు ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్ర సిడిపిఓ సునీత ఉద్యాన శాఖాధికారిణి జై శ్రీ ఏపీఎం ఖాజా రంతుల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రా ఏఐను ఆవిష్కరించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**విద్యార్థుల సందేహాల పరిష్కార వేదికగా ఆస్ట్రా ఏఐ నిలుస్తుందన్న వేమిరెడ్డి**

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆస్ట్రా ఏఐ సరికొత్త ఫీచర్‌ను నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. నగరంలోని స్థానిక హరినాధపురం నందు గల విబిఆర్ కార్యాలయంలో అంతర్జాలం ద్వారా ఫీచర్ను గురువారం విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విబిఆర్ మాట్లాడుతూ.. ఆస్ట్రా ఏఐ ద్వారా విద్యార్థులు తమ సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు సులభమైన సమర్థవంతమైన జవాబును అందిస్తుందని, ప్రతి విద్యార్థి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ఫీచర్ను అందించిన టీం లీడర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టీం లీడర్ దాసరి ప్రసాద్ మాట్లాడుతూ.. వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఎన్‌లరన్ టీమ్ అభివృద్ధి చేసిన ఆస్ట్రా ఏఐ సందేహ పరిష్కార ఫీచర్ రూపొందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఫీచర్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు తక్షణ స్పందనతో తమ సందేహాలను పరిష్కరించుకునే అవకాశం పొందుతున్నారన్నారు.

# ఆనం కాంస్య విగ్రహం ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ముద్దుబిడ్డ ఆనం వివేకానంద రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆనం శిష్యులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. గురువారం ఆనం శిష్యవర్గంతో కలిసి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేకంగా సత్కరించారు. కాంస్య విగ్రహం ఏర్పాటు నిర్ణయంపై ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆనం రాజకీయాలను ఒంటబట్టించుకున్న వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ప్రజా సేవలో చిరస్థాయిగా నిలిచిపోతున్నార న్నారు. ఆనం వారసుడిగా తాను పీహెచ్‌డీ చేస్తే.. శ్రీధర్‌రెడ్డి డాక్టరేట్ పొందారన్నారు. ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి నెల్లూరు ముద్దుబిడ్డగా నిలిచిన ఆనం వివేకానందరెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తుండటం.. తమకు ఎంతో గర్వకారణమన్నారు. వచ్చే నెల31 నాటికి కాంస్య విగ్రహం శంకుస్థాపన చేస్తామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఆరు నెలల్లో విగ్రహం ఏర్పాటు పూర్తి చేస్తామని చెప్పారని, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నిర్ణయం. జిల్లా ప్రజలకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆ రోజుల్లో ఆనం వివేకానందరెడ్డి ఎలాంటి రాజకీయాలు చేసేవారో.. నేడు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కూడా అలాంటి విధానాలనే అవలంభిస్తున్నారన్నారు. ఆనం దగ్గర ఉన్న 15 సూత్రాలను అవపోసన పట్టి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ పాటిస్తున్నారని చెప్పారు. ఆనం రాజకీయ కర్మాగారంలో ఎదిగిన తమను మళ్లీ కలిపిన శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేపాటి చైతన్య, మాధవ్ రెడ్డి, బర్న బసు, మేఘనాథ్ సింగ్, నారాయణ రెడ్డి, అలహరి విజయ్, ఖాదర్ బాషా, పేరా రెడ్డి, హనుమంత రావు, ముజీబ్, షామీమ్, ఆనంద్, లయన్స్ క్లబ్ ప్రముఖులు, ఆనం వివేకానంద రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## సుందరేశ్వర స్వామికి ప్రదోషకాలం పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉప ఆలయమైన శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు త్రయోదశి సందర్భంగా గురువారం ప్రదోషకాల పూజ శ్రీ సుందరేశ్వర స్వామి వారికి నందీశ్వరునికి సాయంత్రం అభిషేకం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలన్నీ అర్చకులు వేద పండితులు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.

## టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎస్సీ కాలనీలో టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు కార్డులు ట్యాగులు గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి సభ్యత్వం కార్యకర్తకు ఒక వరం లాంటిది అన్నారు. వంద రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 90వేలకు పైగా సభ్యత్వాలు నమోదవడం గర్వించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి పరుగులు పెట్టిస్తున్నారని, అధికారం చేపట్టిన పది నెలల్లోనే రాష్ట్రానికి కోట్లాది రూపాయలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బయన్న టిడిపి నాయకులు బజ్జ నరసింహులు నల్లిపోగు రాజా శ్రీ కుర్తి రవీంద్రబాబు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాహన సౌకర్యం ఏర్పాటు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బీజంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు దూర గ్రామాల నుంచి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు సహాయ సహకారాలతో వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆ వాహనాన్ని పాఠశాల ఆవరణలో గురువారం బండగానిపల్లి సర్పంచ్ లక్కు రమణమ్మ ఏఎంసీ చైర్మన్ అనితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలకు సమయానికి వచ్చేందుకు అనుకూలంగా వాహన వస్తే కల్పించడం సంతోషకరమన్నారు. ఈ వాహనాన్ని వచ్చే ఏడాది కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహానికి మంగళసూత్రం వితరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో మాలేపాటి కుటుంబ సభ్యులు దగదర్తి మండలంలో తను కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు కావలి నియోజకవర్గంలోనే కాకుండా నెల్లూరు జిల్లాలో కూడా ఎంతోమంది ప్రమాదాలు శాత్తు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని మాలేపాటి కుటుంబ సభ్యులు పరామర్శించి తనుకు తోచిన విధంగా వారికి ఆర్థిక సహాయాన్ని కల్పిస్తూ భరోసా కల్పిస్తున్నారు. అలాగే కుటుంబ సభ్యుల యొక్క దాతృత్వంతో దగదర్తి మండలంలోని పెద్ద పుత్తేడు గ్రామవాసులు వడ్లమూడి ప్రసాద్–శీనమ్మ కుమారుని వివాహ సందర్భంగా గురువారం దగదర్తి మండల మాజీ జడ్పీటీసీ మాలేపాటి పద్మావతి మాంగళ్యంను ప్రధానం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాలేపాటి వారికీ కృతజ్ఞతలు తెలిపారు. వారు చేస్తున్న సేవలకు దేవుడు ఇంకా వారిని వారి కుటుంబాలను ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళండి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో మెరిట్, రోస్టర్ విధానం లో జరుగుతున్న లోపాలను నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని గురువారం బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నూతనంగా జరుగుచున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు సంబంధించి తీసుకు వస్తున్న చట్టంలో ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాల లకు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్. 65 జీవో ఎంఎస్ నెంబర్ 90లకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. విద్యాశాఖ పూర్తిగా మెరిట్ ఆధారంగా సీని యారిటీ జాబితాలను సిద్ధం చేయడం ఇప్పటి వరకు జరుగుతున్న విధానానికి ఇది పూర్తి వ్యతిరేకమని ఈ విధానం వలన రిజర్వ్ కేటగిరీలో అర్హత పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయులే కాకుండా అన్ని వర్గాల మహిళ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉపాధ్యాయుల పదోన్నతుల్లో రిజర్వ్ కేటగిరి ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టాన్ని ఎమ్మెల్యేకి వివరించారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బీటీఏ. జిల్లా శాఖ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీటీఏ ఉపాధ్యక్షులు పి.లక్ష్మయ్య, ఎద్దు బ్రహ్మయ్య జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆనందరావు జిల్లా కార్యదర్శి పి. శివరామయ్య, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి చెక్క రవికుమార్, శేఖర్, పి. శివకృష్ణ, జె.మాధవ, బి.రోశయ్య, కె.రాములు, ఏ.సురేష్‌బాబు డి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న 303 అభివృద్ధి పనులలో భాగంగా 34, 35 డివిజన్‌లలో అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా 303 అభివృద్ధి పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నేను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అలాగే 303 అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలు వారి సొంత పనులలా భావించి భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి కలెక్టర్, కమిషనర్‌కి, అధికార యంత్రాంగానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ షేక్ మెహతాబ్ వారి ఆధ్వర్యంలో గురువారం ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిడ్స్ పంపిణీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండా పుట్టకుండా ప్రజలు చూసుకోవాలని, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు కిట్లు ఉపయోగించి శరీరంలో వ్యాధి సోకిన ప్రాంతాలను శుభ్రం చేసుకొని జాగ్రత్త వహించాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారు సరైన చికిత్స తీసుకుంటే వ్యాధి ఉధృతం కాకుండా తగ్గుతుంది అని ప్రతి మూడు నెలలకు 12రోజుల చొప్పున ఒక సంవత్సరంలో నాలుగు పర్యాయాలు చికిత్స తీసుకోవాలని తెలియజేసి ఈ వ్యాధి నివారణకు ఇంటి ముందు మురుకు కాలువలలో మడ్డి ఆయిల్ స్ప్రే చెయ్యాలని తెలియజేశారు. అలాగే సిహెచ్‌ఓ కే.చంద్రయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం వారు అందజేసిన కిట్లును ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకోవాలని వ్యాధి తీవ్రతను తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో స్పాట్లో ఆధార సెంటర్‌ను ఏర్పాటు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం స్థానిక 35 వార్డులో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలు ఏ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన విషయం అది తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆ సమస్యలపై పరిష్కారం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా 35 వార్డులు స్థానిక ఎస్టి కాలనీలో గిరిజనులకు ఇప్పటివరకు ఆధార్ నమోదు కాలేదని ఎమ్మెల్యే కి విన్నవించుకున్నారు. ఆ గిరిజనులకు వెంటనే ఆధార్ కార్యక్రమాన్ని చేపట్టాలని కావలి తహసిల్దార్‌కి ఆదేశాలు జారీ చేయగా అప్పటికప్పుడే తహసిల్దార్ ఆధార కేంద్రాన్ని ఏర్పాటు చేసి గిరిజనులకు ఆధార్ కార్డులను మంజూరు చేయడం కూడా జరిగింది. అక్కడి గిరిజనులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి వారిపై అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే స్పాట్లో ఆధార్ కేంద్రాన్ని నమోదు చేసిన తహసిల్దార్ మీద ప్రశంసల వర్షం కురిపించారు.

# మైపాడు పంచాయతీలో పౌష్టికాహార పక్షోత్సవాలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట ప్రాజెక్ట్ మైపాడు పంచాయతీలో పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. 1000 రోజుల సంరక్షణలో భాగంగా గర్భం ధరించిన నాటి నుండి బిడ్డ పుట్టి రెండేళ్లు నిండే వరకుగల రోజులను వెయ్యి రోజులుగాలెక్కకట్టి గోల్డెన్ డేస్ అని పిలుస్తారని, ఈవెయ్యి రోజులు తల్లి బిడ్డలకు ముఖ్యమైన రోజులు కనుక సంరక్షణను సంపూర్ణంగా అందించి మంచి పౌష్టికాహారం అందించి వారి పెరుగుదలకు ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడాలని అలాగే అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పౌష్టికాహార పక్షోత్సవాలు 15 రోజులు పాటు 08/04/25 నుండి 22/04/25 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించి తల్లులకు అవగాహన కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజుల టీచర్లు, హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆకస్మిక తనిఖీ : ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెంపట్టణ పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికొన్నత పాఠశాలను ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, బోధన సంబంధ విషయాలపై అధ్యాపకులతో మాట్లాడారు. మిడ్ డే మిల్స్ నిర్వహణపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న విద్యా సంవత్సరలో హైస్కూల్‌గా అప్ గ్రేడ్ కానున్న రామచంద్రాపురం అప్పర్ ప్రైమరి స్కూల్ కావాల్సిన అదనపు వసతుల గురించి ఉపాధ్యాయులతోచర్చించారు. విద్యా బోధనలో ఉన్నత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రామ చంద్రాపురంలో స్థానిక కౌన్సిలర్ కత్తి శ్రీదేవితో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలయ్య, సునీల్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమం పై పాలకులు దృష్టిపెట్టాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** చట్టపరంగా వారికి చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలని ఎక్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర హోం మంత్రి అనితకు బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరులో బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్ బకాయిలపై ఇరిగేషన్ పంచాయతీ రాజ్ డిఆర్‌డిఏ డ్రామా శాఖలపై సమీక్ష జరిగింది. కానీ రోజుకు 24 గంటల పాటు అందుబాటులో ఉండే పోలీసు శాఖ బకాయిలు పెండింగ్ పై పాలకులు దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పోలీసులకు రావలసిన బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల డిఎటిఎ సరెండర్ లీవ్‌లో ఫైనల్ క్లీన్ ఎన్కాష్మెంటు బకాయిలు దీర్ఘకాలంగా పెండింగ్లో రాష్ట్రంలో సాధారణ మధ్యతరగతి పోలీస్ కుటుంబాలు ఆర్థిక సమస్యలను సకాలంలో వారి అవసరాలు తీరే విధంగా చట్ట ప్రకారం వారికి రావలసిన బకాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఎండలో నిలబడి ఎండ తీవ్రతను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు ఆరోగ్య సంక్షేమం దృష్ట్యా వేసవికాలంలో పనిగంటలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి నేత రమేష్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రమేష్ రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు సంతాప సభ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ ( ఏపీఈజేయు) రాష్ట్ర కో కన్వీనర్ ఉడత రామకృష్ణ అదేశాలు మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ ఫౌండర్, రాష్ట్ర నాయకులు, స్పెడ్ న్యూస్ ఎడిటర్ రమేష్ రెడ్డి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్, సదా మీకోసం దిన పత్రిక కావలి రిపోర్టర్ ఆవుల వెంకటేశ్వర్లకు గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సమాచార, పౌర సంబంధాల శాఖ నెల్లూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సదారావు పాల్గొని మాట్లాడుతూ.. రమేష్ రెడ్డి చాలా మంచి వ్యక్తి అని, మా కార్యాలయానికి ఎప్పుడూ వచ్చిన అందరితో కలసిమెలసి సంతోషంగా ఉండేవారని తెలిపారు. స్థానిక పత్రికలవారికి అన్ని విధాలా సహాయ సహకారాన్ని అందించేవారని కొనియాడారు. ఆవుల వెంకటేశ్వర్లు చాలా సీనియర్ రిపోర్టర్ అని తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం తరపున వారికి వచ్చే అన్ని సంక్షేమాలను అందించే వరకు సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. మరొక అతిధి ఏపియూడబ్ల్యూజే జిల్లా ఎలక్ట్రానిక్ మిడియా జిల్లా అధ్యక్షులు తిరుమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ.. యూనియన్ తరుపున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి ఆర్‌పిఐ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షైక్ మాబు, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, కృష్ణపట్నం పోర్టు మీడియా మేనేజర్ బొనిగి శీనయ్య, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ గౌరవ సలహాదారులు జి.ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి శివకుమార్, కోశాధికారి మాటేటి రత్నప్రసాద్, ఏపిఈఆర్‌యూ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రావూరి రమేష్, ఏపియూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి గడ్డం హనోక్, ఏపీఈజేయు నాయకులు పిగిలం నాగేంద్ర, వరప్రసాద్, ఉదయ్ కుమార్ రెడ్డి ,ఉదయ్ కుమార్, పిగిలం చక్రధర్, సింహపురిటుడే సంపాదకులు గౌస్ బాషా బహుజన భేరి సంపాదకులు ప్రతాప్, సింహపురి వాయిస్ సంపాదకులు హుమయున్, నమేస్తే నెల్లూరు ఎడిటర్ జడ్డయ్య, ఆవుల వెంకటేశ్వర్లు కుమారులు నితీష్, ప్రెస్‌క్లబ్ ఇన్‌చార్జ్ ఆరవ సుధాకర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు వారి పాలెం గ్రామ ఆరాధ్య దైవం సీతారామ సమేత కోదండరామ స్వామి దేవస్థానం నందు గురువారం రాత్రి శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పోచారెడ్డి బ్రదర్స్ తో పాటు కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా ఉండి భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ వేదికను విశేష పుష్పాలంకరణతో అలంకరించారు. వేద బ్రాహ్మణులు వేదమంత్రాలతో స్వామి కళ్యాణం నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణతో కళ్యాణ వేదిక కళకళలాడింది. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవం చూసి పరవశించి పోయినారు. అదేవిధంగా తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు, దువ్వూరుచంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పొన్నమానుసేవ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఎర్రబల్లి పాలెం గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు పొన్నమానుసేవ కార్యక్రమం వైభవంగా జరిగింది. కొత్తూరు భక్తులు ఉభయకర్తలుగా కార్యక్రమాన్ని జరిపించారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు జరిపించారు. సాయంత్రం ఉభయకర్తలుఅందజేసిన పూజా సామగ్రితో స్వామివారిని పొన్న మాను పై అధిష్టింపజేసే గోపికల పరివేష్టితంగా అలంకరించి ఊరేగింపు పీఠంపై అధిష్టింపజేసే గ్రామోత్సవం నిర్వహించారు. పొన్నమాను దగ్గర గోపికలు వేచి ఉండడం సర్వాంగ సుందరంగా అలంకరించడం భక్తులకు మహదానందాన్ని కలిగించింది స్వామివారిని కనులారా దర్శించు భక్తులు తీర్ధ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## కొత్తపేట శివారులో పులి సంచారం?

**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ –కొత్తపేట గ్రామ శివారు ప్రాంతంలో పులి సంచరిస్తుందని గ్రామస్తులు ఆటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో డీఆర్ఓ మురళి, ఎఫ్‌బిఓ ప్రసాద్‌లు గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. పశువుల దొడ్డికి ఆనుకోని ఉన్న ప్రాంతంలో బహిర్భుమికి వెళ్లిన వారికీ పులి కనిపించిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆటవీ శాఖ అధికారులు పులి పాదముద్రాల కోసం పలు ప్రాంతలను పరిశీలించారు.

## చిరుధాన్యాల ఉపయోగాలను తెలియజేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు కార్యకర్తలు చిరుధాన్యాల ఉపయోగాలపై అవగాహన కల్పించాలని సిడిపిఓ సునీత సూచించారు. ఆమె గురువారం పట్టణంలోని కొల్లవేది అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా బాలింతలు గర్భిణులకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన రాగులు సజ్జలు జొన్నలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. ప్రతి గర్భిణి కాన్పు అయ్యేంత వరకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రాల ద్వారా అందించే గుడ్లు పాలు బాలామృతం ఉపయోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు చిన్నారులను సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలన్నారు. వాటి వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో గిరిజనులకు ఆధార్ కార్డులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డులు అందిస్తున్నామని అధికార పార్టీ నాయకులు అన్నారు. గురువారం దొరువుల పాలెం గ్రామపంచాయతీలో గిరిజనులకు ఆధార్ మెగా క్యాంపు కార్యక్రమం జరిగింది. సర్పంచి సునందమ్మతోపాటు అధికార పార్టీ నాయకులు అధికారులకు గిరిజనులకు సహకారం అందించారు. జిల్లా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కవచంగా ఉండే శక్తి యాప్‌పై గురువారం మహిళా పోలీసులు కోటమ్మ, సునీత అనే మహిళ పోలీసులు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. పట్టణంలో అన్ని ప్రాంతాలలో తిరుగుతూ మహిళలకు వారి సెల్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేస్తూ ఈ యాప్ యొక్క అవగాహన దీని నుండి మహిళలు పొందవలసిన రక్షణ గురించి వివరించారు. మహిళలపై దాడులు, ఈవిటిజింగ్, వేధింపులతో కలిగే ఇబ్బందికర పరిస్థితుల్లో ఈ యాప్ ఉపయోగించి పోలీసుల సహాయం పొందవచ్చుని వారు తెలిపారు.

## వండురుగుంటలో పౌష్టికాహార సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వండురుగుంట అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాదాలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాల సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో సూపరవైజర్ రత్నమ్మ పాల్గొని ప్రసంగించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గంధళ్ళ వేణు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయూ కార్మికుల ధర్నా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక డిపో ఎదుట ఎన్ఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘ నాయకులు గురువారం ధర్మ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నాలు చేపడుతున్నామన్నారు. కార్మికులకు లబ్ధి చేకూర్చే సరుకులర్లను వెంటనే అమలు చేయాలని పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, శివశంకర్, కాశీ విశ్వనాథ్, రాములు, పని కుమార్, సలాం, ఏడుకొండలు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జైలు ఖైదీల కోసం న్యాయవాదుల నియామకం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** సుప్రీం కోర్టు ఆదేశాలతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్రంలోని నాలుగు ప్రధాన సెంట్రల్ జైళ్లలో ఖైదీల స్థితిగతులు వారికి కావలసిన న్యాయ పరమయిన సహాయ సహకారాలు పరిశీలించేందుకు న్యాయవాదుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా జడ్జి జి మాలతి గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు నెల్లూరు జిల్లాకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు పి.ఝాన్సీ, డి.శివకామేశ్వరి, వి.సుభాషినమ్మ, బి.ప్రతాప్, జి.యసార్, రవితేజారెడ్డి లను నియమిస్తూ న్యాయమూర్తి ఉత్తరులు జారీ చేశారు రాష్ట్రంలో విశాఖపట్నం, కడప, రాజమహేంద్రవరంలో కూడా న్యాయవాదుల బృందాన్ని నియమిస్తూ ఆయా కేంద్రంలో ఉన్న న్యాయవాదులు ఖైదీలకు మహిళా ఖైదీలకు న్యాయపరంగా అవసరమైన సహకారాన్ని అందించాలని వారికి సంబంధించిన రిపోర్టులను తయారుచేసి రాష్ట్ర హైకోర్టు ద్వారా సుప్రీంకోర్టుకు పంపాలని కూడా ఆదేశించారు. కింది కోర్టులో శిక్ష పడిన ఖైదీలు అపీలు చేసుకొనుటకు పెరోల్ తదితర విషయాలపై అవసరమైన న్యాయపరమైన సహాయ సహకారాలు గురించి వారికి సంబంధించిన సమస్యలను విని రిపోర్టు చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది ఈనెల 15, 16, 22, 23వ తేదీలలో ఈ బృందం సెంట్రల్ జైలుకు వెళ్లి అక్కడి ఖైదీలను విచారించి తగు రిపోర్టులు తయారుచేసి హైకోర్టుకు పంపుతారు. గతంలో ఖైదీల స్థితిగతులు తెలుసుకునేందుకు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎంతగా ప్రయత్నిస్తున్నా అక్కడక్కడ కొన్ని లోపాలు జరగడంతో వారి సమస్యలపై ఫిర్యాదులు అందుతూనే వున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశానుసారం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఖైదీల స్థితిగతులు తెలుసుకునేందుకు ఈ మేరకు న్యాయ వాదుల బృందాన్ని నియమించింది. ఈ బృందానికి సంబంధించిన న్యాయవాదులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి సమాచారం పంపించారు. అలాగే జిల్లా జైలు సూపరింటెండెంట్‌కు కూడా సమాచారం అందించి జైలులో న్యాయ సహాయం కోరే ఖైదీల లిస్టు తయారు చేయాలని కోరారు. ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం పట్ల పలువురు ప్రజాస్వామ్య సంఘాల వారు హర్షం వెలిబుచ్చారు.

# గొలుసు దొంగల అరెస్టు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు గొలుసులు చోరీ చేసే దొంగలను ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి ఓ బంగారు చైను రికవరీ చేసినట్లు సీఐ గంగాధర్ గురువారం తెలిపారు. కోవూరు పట్టణం స్టవ్ బీడీ కాలనీకి చెందిన పటాన్ కాసిం, దేవరకొండ శివ అనే ఇద్దరు వ్యక్తులు గత సంవత్సరం పాత జంగాలపల్లి వద్ద ఓ వృద్ధ మహిళను టార్గెట్ చేసుకొని ఆమె మెడలో ఉన్న బంగారు చైను తెంచుకొని పరారయ్యారు. అయితే దీనిపై కేసు నమోదు చేసుకున్న ఆత్మకూరు ఎస్ఐ జిలాని నిందితుల కదలికలను తెలుసుకొని పటాన్ కాసింతోపాటు నిందితులకు సహకరించిన పటాన్ రహీం అనే వ్యక్తిని నెల్లూరు పాలెం వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మీడియాతో మాట్లాడుతూ.. విలువ కలిగిన వస్తువులు ధరించి ఒంటరిగా వెళ్లే మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. అలానే వేసవి సెలవుల్లో బంధువుల ఇళ్లకు వెళ్లే క్రమంలో ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు తమతో పాటు తీసుకెళ్లడం లేదా లాకర్లో భద్రపరుచుకోవడం వంటి జాగ్రత్తలు పాటు పోలీసులకు సమాచారం ఇస్తే లాక్డ్ హౌస్ మేనేజింగ్ సిస్టమ్ ద్వారా దొంగతనాలకు ఆస్కారం లేకుండా ఇంటిని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు పడుతుందని తెలిపారు. ఈ సేవలను ఆత్మకూరు సర్కిల్ లోని ప్రజలు వినియోగించుకోవాలని సీఐ గంగాధర్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐలు జిలాని, సాయి ప్రసాద్, ఐడి పార్టీ చెన్నకేశవులు, హెడ్ కానిస్టేబుల్ జేమ్స్, కానిస్టేబుళ్లు విజయ్ కుమార్, అశోక్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో పౌషహకార పక్షోత్సవాలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఏఎస్పేట సెక్టార్‌కు సంబంధించి పోషకహార పక్షోత్సవ కార్యక్రమాన్ని గురువారం సెక్టర్ సూపర్వైజర్ పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టర్ సూపర్వైజర్ మాట్లాడుతూ.. బాలింతలు, గర్భవతులు, చిన్నారులలో, పౌష్టిక ఆహారం, లోపాన్ని నివారించడంపై వందరోజుల సంరక్షణపై అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. అలాగే చిన్నారుల్లో పోషక ఆహారం, లోపం బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి అదనపు ఆహారాన్ని తీసుకునే విధానాన్ని తల్లులకు పలు సలహాలతో సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు, చిన్నారులు, ఏఎన్ఎం, వి.విజిత, ఆశా కే.సునీత, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాఠశాలల ఆవాస ప్రాంతాల పరిధిలో బడి ఈడు పిల్లలను ఉపాధ్యాయులు గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన గురువారం పట్టణంలోని దళితవాడ పాఠశాలను తనిఖీ చేశారు. ఏసే టు పరీక్షలను పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో చిన్నారులకు చల్లని తాగునీటిని అందించేందుకు మట్టి కుండలను ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ ఉపాధ్యాయులు రామకృష్ణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపడుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రామకృష్ణారావు పేర్కొన్నారు. ఆయన గురువారం స్థానిక రైతు సేవా కేంద్రంలో పంచాయతీ నీటి సరఫరా చేసే సిబ్బందితో సమీక్షించారు. సిబ్బంది ప్రతి వీధి తిరుగుతూ పైప్ లైన్ల లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. నీటి వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ జగన్నాథం ఈవో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మేకపాటి శుభాకాంక్షలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంత సాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు గుండు బోయిన వెంకటరమణ స్వగృహానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విచ్చేశారు. వెంకటరమణ కుమార్తెకు ఇటీవల వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులతో ఆయన పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో సోమశిల ఉపసర్పంచ్ మహబూబ్ బాషా, మండల వైసిపి కన్వీనర్ బిజి వేముల పిచ్చిరెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, వైకాపా నాయకులు అంబటి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, గుండు పైన ఈశ్వరయ్య, కమతం శోభ, లక్ష్మీదేవి, ముక్కు మస్తాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టేపాడులో పౌష్టికాహార సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడులో ఐసీడీఎస్ సీడీపీఓ పి. సునీలత పర్యవేక్షణలో సూపర్ వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో గురువారం వారం పౌష్టికాహారా అవగాహనా సదస్సు నిర్వహించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు తగినంతగా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యావంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనిమాన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హెూమియోడిస్పెన్సరి, ఇనమడుగు కోవురు మండలం నందు ప్రపంచ హెూమియోపతిక్ దినోత్సవం, హానిమన్ జన్మదిన వెడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇనమడుగు అల్లోపతి డాక్టర్స్, వారి సిబ్బంది, అయుర్వేద డాక్టర్స్, సిబ్బంది హెూమియోపతి డాక్టర్స్, సిబ్బంది పాల్గొని కేకు కోసుకుని, హానిమన్ జీవిత విశేషాలను, మెడికల్ ప్రాక్టీస్ గురించి విశ్లేషించారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్లు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఏఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు గురువారం ఫైలేరియా, ఎంఎండిపి, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, మంజులమ్మ, సురేష్ బాబు, ఫైలేరియా కిట్లు వాడు విధానంపై వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఫైలేరియా రోగి ప్రతి రోజు సాయంత్రం గోరువెచ్చటి నీటిని టబ్బులో తీసుకుని ఫైలేరియా సోకిన కాలును సబ్బుతో కడుకోని టవల్తో శుభ్రం చేసుకొని ఆయింట్మెంట్ పూసుకోవాలన్నారు. అప్పుడే బోదవ్యాధి కాలికి ఎలాంటి ఇన్ఫెక్షన్ల సోకవని తెలియజేశారు. కార్యక్రమంలో సభ్ యూనిట్ అధికారి ఖాదర్ భాషా, ఎంపిహెచ్ఈఓ, చిన్నయ్య, ఎంపిహెచ్ఎస్ఎఫ్ కుమారి పాల్గొన్నారు.

## 13న గురుకులం ప్రవేశ పరీక్ష : ప్రిన్సిపల్ సుజాత

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఐదవ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశం నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 13వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సుజాత గురువారం తెలియజేశారు. Http://apbragoet. Apcfss.im వెబ్‌సైట్ నందు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు. పరీక్షా కేంద్రాలకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష కొరకు వస్తున్న విద్యార్థులు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు, అదే రోజు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశపరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4.30 నిమిషాల వరకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ అన్నారు. హాల్ టికెట్ తీసుకుని వస్తూ దాంతోపాటు విద్యార్థులు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# దుర్భరమైన రోడ్లతో అవస్థలు పడుతున్న ప్రజలు

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో రోడ్డు దెబ్బతిని దుమ్ము ధూళితో దుర్భరంగా మారింది. నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణాలు సాగించేవారు దుర్భరమైన రోడ్డుతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగరంలోని బట్వాడి పాలెం వద్ద ఉన్న రోడ్డు గుంటలమయంగా మారింది. ఇక్కడ నిత్యం ట్రాఫిక్ సమస్య ఉండగా దీనికి తోడు ఈ దుర్భరమైన రోడ్డుతో ప్రజలు పడే అవస్థలు వర్ణాతీతం. ఈ ప్రాంతంలో వాహనాల జోరు కూడా అధికంగా ఉంది. బట్వాడి పాలెం, పొట్టెపాలెం రోడ్డు వరకు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ఇసుక వాహనాలతో పాటు ఇతర వాహనాల జోరు కూడా ఎక్కువగా ఉంది. దెబ్బతిన్న ఈ రోడ్డు దుమ్మూధూళితో నిండిపోయింది. బట్వాడి పాలెం నుంచి పొదలకూరు రోడ్డు సర్కిల్ వరకు రోడ్డు అక్కడక్కడ దెబ్బతిని అధ్వానంగా మారాయి. దెబ్బతిన్న రోడ్లతో నిత్యం ప్రజలు అవస్థలు పడుతూనే ఉన్నారు. రోడ్ల పక్కనే మట్టి దిబ్బలు నిండిపోయి వాహనాల జోరుతో దుమ్ము ధూళి ఎక్కువయ్యి ప్రజలు అనారోగ్యాల బారిన పడే విధంగా ఉంది. రోడ్లను శుభ్రపరిచే వాహనం ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం రోడ్లపై మట్టి, దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న



పనులు వేగవంతం కాకపోవడంతో ప్రజలకు ఈ అవస్థలు తప్పడం లేదు. ఇకనైనా అధికారులు దెబ్బతిన్న రోడ్డు, దుమ్ము ధూళితో నిండిపోయి రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# అరుంధతి వాడలో స్మశానవాటికు మరమ్మత్తుల లోపం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని అరుంధతి వాడలో స్మశాన వాటికకు వెళ్ళు దారి ముళ్ళ కంపలతో నిండిపోయింది. మనిషి జీవించడానికి ఇల్లు ఉన్నట్లే చనిపోయిన తరువాత ఖననం చేయడానికి ఏ ఊరికైనా శ్మశాన వాటిక ఉండాలి. మండల కేంద్రంలోని అరుంధతియ వాడలో చిన్న చెరువు దగ్గర శ్మశాన వాటిక ఉంది. కానీ అందుకు దారి మాత్రం ముళ్ళ కంపలమైంది. సైదాపురం పంచాయతీలోని అరుంధతి వాడలో శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి మరమ్మత్తులకు గురై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరుంధతి వాడలో చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు చేయాలంటే ముళ్ళ కంపల మధ్య నుంచి అతి కష్టంగా శ్మశాన వాటికకు తీసుకు వెళ్ళాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. గ్రామ శ్మశాన వాటికకు ముళ్ళ కంపలను దారికి తొలగించాలని, స్మశాన వాటికకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ బెయిల్‌ని వెంటనే రద్దు చెయ్యండి : నుడా ఛైర్మన్ కోటంరెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశ్యంతోనే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి జనాల్లో తిరిగితే.. విద్వేషాలు రెచ్చగొట్టే ప్రమాదముందని వెంటనే ఆయన బెయిల్ రద్దు చెయ్యాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 16 నెలల జైలులో ఉండి.. 11 ఏళ్ళుగా బెయిల్ మీద తిరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి.. రాజకీయ లబ్ది కోసం రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నాడని మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కృంచి.. తద్వారా రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చావును అడ్డంపెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి.. రాప్తాడులో బలప్రదర్శన చేశాడని విమర్శించారు. పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ పై కేసు నమోదు చేసి.. బెయిల్ రద్దు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. బెయిలు పై బయట ఉన్న జగన్మోహన్ రెడ్డి తన బెదిరింపులతో సాక్షులను ఇండైరెక్ట్‌గా బెదిరిస్తున్నట్టే ఉందన్నారు.. హెకాప్టర్ విండ్ షీల్డ్



విరిగిపోయింది అనేది డ్రామా అని.. ముందు అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఆయన రోడ్డు మార్గంలో బెంగుళూరు వెళ్లారన్నారు. ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో జగన్ మరోసారి ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నాడని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మామిడాల మధు, పిట్టి సత్య నాగేశ్వర రావు, కువ్వారపు బాలాజీ అంచూరి శ్రీనివాసులు నాయుడు, తంబి సుజన్ కుమార్, షేక్ జహీర్, కమతం ప్రశాంత్ కుమార్,గంగవరం నాని, కొకు మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గండికోటకు సంస్కార భారతి పురస్కారం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు కథలు, కవితలు, పద్యాలతోసంస్కారం, సహనం, పరోపకారం, దాతృత్వం, ధార్మిక జీవనం వంటి సద్గుణాలకు బాటలు వేస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్‌కు సంస్కార భారతి పురస్కారం గురువారం అందజేశారు. ఉగాది, శ్రీరామనవమి సందర్భంగా విజయవాడ సంస్కార భారతి, డాక్టర్ రామన్ ఫౌండేషన్ సంయుక్తంగా విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం, విలువలు చిన్నప్పటినుండే పెంపొందిస్తున్న ప్రముఖులకు ఈ పురస్కారాలు అందించినట్లు సంస్కార భారతి అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర శర్మ, శ్రీనివాస్ తెలిపారు. సంస్కార భారతి పురస్కారం అందుకున్న గండికోటను ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు అభినందించారు.

# విక్రమ్ రెడ్డిని సన్మానించిన బొమ్మిరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరులోని మేకపాటి నివాసంలో గురువారం వైసిపి నియోజ కవర్గ పంచాయతీ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవి కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి శాలువా, పుష్ప గుచ్చంతో సన్మానించారు.

# మంత్రి ఆనం కార్యక్రమాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఈనెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నెల్లూరు మినీ బైపాస్ రోడ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి నివాళులర్పిస్తారని కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం కడప జిల్లా బద్వేలు మార్గంలో సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కడపజిల్లా ఒంటిమిట్ట నందు శ్రీ సీతారామ కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని, 12వ తేదీ శనివారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 47 కుటుంబాలకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం మధ్యాహ్నం 1.00 గంటకు విజయవాడ పయనమవుతారని వారు తెలిపారు.

## ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## చంద్రప్రభ వాహనంపై గోపాలుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి అమ్మవార్లకు యాళి ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్లు చంద్రప్రభ వాహనంపై దర్శన మిచ్చారు. దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించినారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. ఛైర్మన్ చంద్రమౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వ హణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## రంగనాయకి అమ్మవారి జన్మ నక్షత్రం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం పంగుని నెల ఉత్తర నక్షత్రం రోజున శ్రీ రంగనాయకి అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి, శ్రీరంగనాయకి అమ్మవారికి తిరుమంజనం సాయంత్రం స్థల పురాణపఠనం, శ్రీ స్వామి వారికి కాశీ యాత్ర ఉత్సవం, ఎదురుకోలు ఉత్సవం, రాత్రి 7 గంటలకు శ్రీ రంగనాయకి శ్రీ రంగనాథుల పంగ్యునుత్తర కళ్యాణం జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఛైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి వారు తెలిపారు.